క్లుప్తంగా

ఘనంగా అయ్యంకి వెంకటరమణయ్య జయంతి



గన్నవరం: స్థానిక ప్రథమశ్రేణి గ్రంథాలయం లో గురువారం గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన చిత్రపటానికి సిల్వర్ జూబ్లీ స్కూల్ హెచ్‌ఎం సువార్తరాణి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. గ్రంథాలయాల స్థాపనలో అయ్యంకి పాత్ర చిరస్మరణీయమని ఆమె పేర్కొన్నారు. ఆయనతోపాటు ఎందరో మహ నీయుల పోరాట ఫలితంగానే ఆధునిక గ్రంథా లయాలు అందుబాటులోకి వచ్చాయని తెలి పారు. గ్రంథాలయాలను విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాల యాధికారి కే నాగరాజు, బీడీసీ పరిమి కోటేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉం గుటూరు మండలం తేలప్రోలులోని గ్రంథాల యంలో అయ్యంకి జయంతి వేడుకలను నిర్వ హించారు. గ్రంథాలయాధికారి కే కృపానందం , పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ



గన్నవరం: స్థానిక వ్యవసాయ సహాయ సంచా లకులు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహా యకులకు నిర్వహించనున్న మూడు రోజుల శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమ య్యాయి. తొలుత శిక్షణ తరగతులను ఏడీఏ ఎం. సునీల్ ప్రారంభించి సిబ్బందికి దిశాని ర్దేశం చేశారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు, పద్ధతులు, రాయితీలపై క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. తద్వారా రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసే విధంగా ప్రోత్సహిం చాలని సూచించారు. అంతేకాకుండా రసాయ నిక ఎరువుల వినియోగం వల్ల దెబ్బతిన్న భూమి సారవంతమై నాణ్యమైన పంట ఉత్ప త్తులను సాధించవచ్చని పేర్కొన్నారు. కార్యక్ర మంలో వ్యవసాయ అధికారులు శ్రీనివాస్, బాలపాప, సులోచన, మాధుర్య, పద్మరాగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్లలో పూడికతీత


రామవరప్పాడు: విజయవాడరూరల్ మం డలం ప్రసాదంపాడులోని పలు అంతర్గత రహదారుల్లో గురువారం డ్రెయిన్లల్లో పూడిక తీయించారు. పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది సమస్యాత్మకంగా మారిన డ్రెయిన్లు గుర్తించి మురుగునీరు పారుదల అయ్యేలా చర్యలు తీసుకున్నారు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా సాయిబాబా ఆలయ సమీపం, బీఎంపీఎస్ రోడ్డు, సెయిం ట్ ఆన్స్ పాఠశాల సమీపంలోనూ, కాల్వగట్టు ప్రాంతాల్లోని డ్రెయిన్లు అస్తవ్యస్తంగా తయార య్యాయి. డ్రెయిన్లలో మురుగునీటికి వర్షం నీరు తోడు అవ్వడంతో పొంగి అంతర్గత రహ దారులపై చేరుకుంది. జాతీయ రహదారిపై ఇరు వైపులా డ్రెయిన్లు పొంగి రహదారిపై తిష్ట వేశాయి. దీంతో పంచాయతీ కార్యదర్శి రాజేం ద్రప్రసాద్ పారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేసి డ్రెయిన్లు పూడిక తీయించారు.

శాకంబరిగా శ్రీఅన్నపూర్ణాదేవి



నున్న(విజయవాడరూరల్): ఆషాఢ మాసం అమావాస్య సందర్భం గా గురువారం నున్న గ్రామంలో శ్రీకాశీవిశ్వే శ్వరస్వామి వారి దేవస్థానంలోని అన్న పూర్ణాదేవికి శాకంబ రిగా అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి సారె సమర్పించారు. భక్తులతో దేవస్థానంలో పండుగ వాతావరణం కనిపిం చింది. ఆలయ ప్రధాన అర్చకుడు డాక్టర్ మామిళ్ళపల్లి ఫణి కుమార్ పూజా కార్యక్ర మాలను నిర్వహించారు. ఆలయ ఈఓ ఎస్. హేమలత భక్తులతో కలిసి అమ్మవారికి సారెను సమర్పించారు.

కానూరు రోడ్డుకు మరమ్మతులు



పెనమలూరు: కానూరు ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టారు. వర్షం చినుకు పడితే కానూరు రహదారి చిత్తడిగా మారి మురుగు నీరు రోడ్డుపై నిలిచిపోతుంది. దీనిపై సాక్షి అనేక కథనాలు ప్రచురించడంతో పాలకులు ఎట్టకేలకు స్పందించారు. ఎమ్మెల్యే బోడె ప్ర సాద్ గురువారం కానూరు ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టారు. అయితే కానూరు రోడ్డు, డ్రెయినేజీ పనులు శాశ్వతంగా చేయక పోవడంతో మరల భారీ వర్షం కురిస్తే పరిస్థితి ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తాత్కాలిక పనులు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని తెలిపారు.

ఖాళీ స్థలాలు.. వ్యాధులకు ఆవాసాలు

- ఖాళీస్థలాల్లో మురుగు, ముళ్లపొదలు
- పొంచి ఉన్న వ్యాధుల భయం
- పట్టించుకోని అధికారులు



కంకిపాడు బ్యాంకు కాలనీలోని ఖాళీ స్థలంలో నిలిచిన మురుగునీరు

కంకిపాడు: ఖాళీ స్థలాలు.. వ్యాధులకు ఆవాసా లుగా మారుతున్నాయి. ఖాళీ స్థలాల్లో నిలిచి ఉం టున్న మురుగు.. పెరుగుతున్న పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలతో స్థానిక ప్రజలు భయాందోళన చెం దుతున్నారు. వ్యాధుల భయం, వర్షాకాలంలో సమస్య మరింత పెరిగే ఆస్కారం ఉండటంతో ప్రజల్లో ఆందోళన రెట్టింపవుతోంది. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదన్న వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

ఎక్కడ చూసినా ఖాళీస్థలాలే

కంకిపాడు ప్రధాన గ్రామంలోని నివాసాల నడుమ కొందరు స్థల యజమానులు స్థలాలు కొనుగోలు చేసి అభివృద్ధి చేయకుండా వదిలేశారు. దీనికి తోడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇబ్బడిముబ్బడిగా వెం చర్లు ఏర్పాటు చేశారు. దీంతో మండల కేంద్రమైన కంకిపాడు సహా అనేక గ్రామాల్లో ఎక్కడ చూసినా ఖాళీస్థలాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా ఖాళీస్థ లాలతో సమస్య మండల కేంద్రమైన కంకిపాడులో తీవ్రంగా ఉంది. ఇళ్లు, వ్యాపార సముదాయాలు, ఆస్పత్రులు, ఫంక్షన్ హాళ్ల సమీపాల్లో స్థలాలు ఖాళీగా ఉన్నాయి. వాటిలో వర్షంనీరు నిలిచిపోయి చెరువులను తలపిస్తున్నాయి. మురుగునీటి నుంచి దుర్గంధం వెలువడుతోంది. అంతేకాకుండా పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు పెరిగిపోవడంతో ఆ స్థలాల్లో ఏం దాగి ఉన్నాయో కూడా అర్థం కాని దుస్థితి. రాత్రిళ్లు విష కీటకాలు, పాములు రోడ్లపైకి వచ్చి యథేచ్ఛగా సంచరిస్తుండటంతో ప్రాణాలు అరిచేత పట్టుకుని రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొందని పట్టణ వాసులు ఆందోళన చెం దుతున్నారు. ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించాల్సి వస్తోందని వాపోతున్నారు.

అసలే వ్యాధుల సీజన్

పైగా వర్షాకాలం కావడంతో ఖాళీస్థలాల్లో మురుగు, ముళ్లపొదల సమస్య రోజురోజుకీ పెరిగిపోతుంది. మురుగునీటిని ఆవాసంగా చేసుకుని దోమలు విజృ ంభిస్తున్నాయి. పగలు, రాత్రీ తేడా లేకుండా విచక్ష ణారహితంగా దాడి చేస్తుండటంతో పట్టణవాసు లకు కంటి మీద కునుకు కరువైంది. దోమల ద్వారా విష జ్వరాలు, ఇతర సీజన్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. వ్యాధులు విజృంభించే కాలం కావడంతో పట్టణ వాసుల్లో భయం రెట్టింపయ్యిం ది. ఇంత వరకూ ఖాళీస్థలాల వల్ల నెలకొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా కార్యాచ రణ రూపొందించలేదు. ప్రజారోగ్యం పట్ల అధికా రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్థల యజమానుల ద్వారా ఖాళీస్థ లాల్లో మురుగు, చెట్లు, పొదల తొలగింపు చర్య లకు ఉపక్రమించడం లేదు. స్థల యజమానులకు నోటీసులు ఇచ్చి తద్వారా స్థలాలను మెరక చేయిస్తే సమస్య పరిష్కారమవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజారోగ్యం ప్రమాదంలో పడిన తర్వాత స్పందించినా ప్రయోజనం ఉండదని స్థానిక ప్రజలు చెబుతున్నారు.



కంకిపాడు ప్రధాన రోడ్డు వెంబడి ఓ స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కలు

దోమల సమస్య అధికం



ఖాళీస్థలాల్లో మురుగు, పొదలు పెరిగిపోయి ప్రమాదకరంగా పరిస రాలు మారుతున్నాయి. దోమలు విజృంభించి కునుకు లేకుండా చేస్తున్నాయి. వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉంది. ప్రజారోగ్య శాఖను సమన్వయం చేసుకుని వ్యాధులు విజృంభించకుండా చర్యలు తీసుకోవాలి.

– కరీముల్లా, కంకిపాడు

ప్రజారోగ్యానికి ప్రమాదం



మండలంలో ఖాళీస్థలాల సమస్య ఎక్కువగా ఉంది. స్థలాల్లో మురుగు నిలిచిపోయి ఉంటుంది. అసలే వర్షాకాలం అధికా రులు అప్రమత్తంగా ఉండాలి. ప్రజారోగ్యానికి ప్రమాదం తలెత్తకుండా చర్యలు చేపట్టాలి. గ్రామాల్లో ఖాళీగా ఉన్న స్థలాల ద్వారా సమస్య ఏర్పడకుండా అధికారులు చూడాలి.

– చోరగుడి శ్రీకాంత్, ఈడుపుగల్లు

బురద, వ్యర్థాలను తరలించరూ..!



కంకిపాడు ఒకటో తూము వద్ద వ్యర్థాలు

కంకిపాడు: అధికారుల అలసత్వం ప్రజలకు శాపం గా మారింది. మురుగు బోదెల తవ్వకం పనులతో కనీసం నడిచేందుకు సైతం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి కంకిపాడు పట్టణంలో నెలకొంది. వివరా ల్లోకి వెళితే.. మండల కేంద్రమైన కంకిపాడు పట్ట ణంలో రెవెన్యూ, మండల పరిషత్, ఐసీడీఎస్ ఇతర కార్యాలయాలకు వెళ్లే రోడ్డు మార్గం ఉంది. ఈ మార్గం వెంబడి ఉన్న బోదెలో వ్యర్థాల తొలగిం పు పనులను పంచాయతీ ఇటీవల చేపట్టింది. వ్యర్థాలు తొలగించిన అనంతరం మట్టి, వ్యర్థాలను ట్రాక్టర్లలో యుద్ధప్రాతిపదికన తొలగించలేదు. రోడ్డు మార్జిన్‌లలో గుట్టలుగా పోసేశారు. కంకి పాడు ఒకటో తూము వద్ద బోదెలోనూ తవ్విన వ్యర్థాలు, మట్టి సైతం నూతనంగా నిర్మించిన సిమెంటురోడ్డు మార్జిన్‌లో గుట్టలుగా పోశారు. వ్యర్థాలు తీవ్ర దుర్గంధం వెలువడుతుండటంతో ఆ ప్రాంతం మీదుగా వెళ్లే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు మట్టి, వ్యర్థాలు కరిగి రోడ్డుపై పారుతున్నాయి. మురుగుగుండా రాకపోకలు సాగించలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల అనాలోచిత చర్య తమకు అవస్థలు తెచ్చిపెట్టిం దని, రోడ్డు మార్జిన్‌లలో పేరుకున్న మట్టి, వ్యర్థా లను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



మండల పరిషత్ కార్యాలయాలకు వెళ్లే మార్గంలో పడవేసిన బురద

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెనమలూరు: పోరంకి ఫీడర్ పరిధిలో మరమ్మ తుల కారణంగా శుక్రవారం ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు పోరంకిలో విద్యుత్ సరఫ రాకు అంతరాయం ఉంటుందని ఈఈ ఆపరేషన్స్ పి.హరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. దీని కారణంగా సీతాపురంకాలనీ, శ్రీనివా సానగర్, కృష్ణవేణి పాఠశాల ప్రాంతం, బందరు రోడ్డు పరిసరాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

గోతులో బోల్తా పడిన ట్యాంకర్



విజయవాడరూరల్: విజయవాడ – విసన్నపేట ఆర్అండ్‌బీ రహదారిలో పాములకాల్వ వద్ద ఇటీవల పడిన పెద్ద పెద్ద గోతులు ప్రమాదభరితం గా ఉన్నాయి. గురువారం ఒక వాటర్ ట్యాంకర్ ఈ గోతుల్లో పడి బోల్తా కొట్టింది. రెండునెలల క్రితం వైఎస్సార్ కాలనీకి చెందిన యువకుడు ద్విచక్ర వాహనంతో గోతిలో పడి తీవ్రగాయాలై చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆ విధంగా రాత్రి సమయాల్లో వర్షాలకు వర్షం నీరు అనుకొని అనేక మంది వాహనాలతో ప్రమాదాలకు గురవుతు న్నారు. ఆర్అండ్‌బీ అధికారులు ఇప్పటికైన రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా కొత్తూరు తాడేపల్లి వెళ్లే రోడ్డులో కూడా పెద్ద గోతులు పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

పద్యనాటకానికి పూర్వవైభవం తేవాలి



మోహినీ విజయం నాటకంలోని ఓ సన్నివేశం

విజయవాడ కల్చరల్: పద్యనాటకం తెలుగు వారి ఆత్మ అని రంగస్థల ప్రముఖుడు అగురు త్రినాథనా యుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మక సమితి సహకారంతో సాయిహృ దయా కళానాట్యమండలి గాంధీనగర్‌లోని హను మంతరాయ గ్రంథాలయంలో గురువారం మోహినీ విజయం పద్యనాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమాలను ప్రారంభించిన త్రినాథనాయుడు మాట్లాడుతూ పద్యనాటకానికి పూర్వవైభవం తీసు కురావాలని పేర్కొన్నారు. రంగస్థల కళాకారుడు కొమ్మినేని సాంబశివరావు మాట్లాడుతూ కళాకారు లను ప్రోత్సహించాలని సూచించారు. గుమ్మడి జయరాజు కళాపీఠం కోశాధికారి జి. జీవన్‌కుమార్, మోడీ సూర్యనారాయణ పాల్గొన్నారు. కళాకారుడు కపిలేశ్వరపు పైడేశ్వరరావును నిర్వాహకులు ఘనం గా సత్కరించారు. రంగస్థల నటులు మోహినీ విజయం పద్యనాటకాన్ని హృద్యంగా ప్రదర్శిం చారు. భస్మాసురునిగా అగురు త్రినాథనాయుడు, విష్ణుమూర్తిగా కేవీ రమణారావు, శంకరునిగా దుర్గా రావు మాస్టారు, లక్ష్మీదేవిగా దుర్గ, మోహినిగా లక్ష్మీశ్రీ నటించారు.

మహానేత విగ్రహానికి జనసేన జెండా

ఉయ్యూరు రూరల్: ఉయ్యూరు మండలం, పెద్ద ఓగిరాల గ్రామంలోని ప్రధాన సెంటర్‌లో దివం గత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి ఏర్పాటు చేసిన మెట్లకు గుర్తుతెలియని వ్యక్తులు జనసేన పార్టీ జెండాలను కట్టారు. గురువారం ఉదయం ఈ దృశ్యాన్ని చూసిన స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు జనసేన జెండాలను తొలగించి మహానేత విగ్రహానికి పాలాభిషేకం చేశారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు వివాదాలకు తెర లేపడం సరికాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు త్రిపురం చందు, సూర్య నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, సాయిరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నటుడు కోట మృతి తీరని లోటు



కోట సంస్మరణ సభలో పాల్గొన్న కళాకారులు, అతిథులు

విజయవాడ కల్చరల్: సినీ నటుడు కోట శ్రీనివాస రావు మృతి సినీ రంగానికి తీరనిలోటు అని తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు పేర్కొన్నారు. పద్మశ్రీ ఘంటసాల చైతన్యవేదిక, శ్రీక ళాభారతి, తెలుగు కళావాహిని ఆధ్వర్యంలో గాంధీన గర్‌లోని కౌతా పూర్ణానందం కళావేదికపై గురు వారం సినీ సంగీత విభావరి, కోట శ్రీనివాసరావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ స్వయం కృషితో ఉన్నత శిఖరాలకు చేరుకున్న నటుడు కోట శ్రీనివాసరావు అని అభివర్ణించారు. కోట వెంకటేశ్వరెడ్డి మాట్లాడుతూ బహు భాషా నటి బి. సరోజ అన్నారు. ఆకాశవాణి విశ్రాంత అనౌన్సర్ మాడుగుల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం కోట శ్రీనివాస రావు పేరుతో పురస్కారాలను ప్రదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో కె. డేవిడ్‌రాజు, బి. వీరభద్ర రావు, గోళ్ల నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. గాయనీ గాయకులు రాజు, కొండేటి దుర్గానాగమణి, మల్లాది స్వాతి, నాగమణి, చిత్రగీతాలను ఆలపించగా.. వారిని నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు.

బాలికను అమ్మమ్మ చెంతకు చేర్చిన పోలీసులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): పెనమలూరు మండలం కానూరులోని హాస్టల్ నుంచి తప్పించుకున్న బాలికను కృష్ణలంక పోలీసులు క్షేమంగా కుటుంబ సభ్యు లకు అప్పగించారు. పోలీసుల కథనం మేరకు.. కానూరులోని నవజీవన్ హాస్ట ల్‌లో ఉంటున్న 11 సంవత్సరాల బాలిక గురువారం ఉదయం హాస్టల్‌లో ఎవ రికీ చెప్పకుండా తప్పించుకుని బయటకు వచ్చింది. నడుచుకుంటూ స్క్యూబ్రిడ్జి వద్దకు చేరుకుంది. ఎటువెళ్లాలో తెలియక బిక్కుబిక్కుమంటూ అక్కడే ఉన్న బాలికను గమనించిన ఒక సెక్యూరిటీ గార్డ్ కృష్ణలంక పోలీసులకు అప్పజె ప్పాడు. బాలిక నుంచి వివరాలు సేకరించిన పోలీసులు బాలిక అమ్మమ్మ కొత్తపేట వాగుసెంటర్‌లో ఉంటున్నట్లు తెలుసుకుని ఆమెకు సమాచారం ఇచ్చారు. ఆమె వెంటనే పోలీస్‌స్టేషన్‌కు చేరుకోగా బాలికను అప్పగించారు.

నేడు న్యాయవాదులకు ఉచిత వైద్య శిబిరం

విజయవాడలీగల్: న్యాయవాదులకు శుక్రవారం బెజవాడ బార్ అసోసియేషన్ హాలులో ఉచిత గుండె పరీక్షలు, కిడ్నీ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు ఏకే బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన న్యాయవాదులు బీబీఏలో ముందుగా రిజిస్టర్ చేయించుకొన్న వందమంది న్యాయవాదులకు మాత్రమే నగరంలోని ప్రముఖ ఆసుపత్రి వైద్యులచేత పరీ క్షలు నిర్వహిస్తారని వివరించారు.

రేపటి నుంచి రాష్ట్ర స్థాయి ట్రైయోథిల్ పోటీలు

పెనమలూరు: ఈ నెల 26, 27వ తేదీల్లో రాష్ట్ర స్థాయి 9వ ఎంపీఏ ట్రైయోథిల్, 2వ టెట్రాథ్లాన్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెలగపూడి ఉజ్వల్ తెలిపారు. గురువారం ఆయన వివరాలు తెలు పుతూ.. పెనమలూరు బ్లూమింగ్‌డేల్ ఇంటర్నేష నల్ పాఠశాలలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలు అండర్ 9, 11, 13, 15, 17, జూని యర్స్, సీనియర్స్, మాస్టర్స్ క్యాటగిరీల్లో బాల, బాలికలకు నిర్వహిస్తామని చెప్పారు. ట్రైయోథిల్ పోటీలో స్విమ్మింగ్, రన్నింగ్, షూటింగ్ ఉంటాయ న్నారు. టెట్రాథ్లాన్ పోటీల్లో ఫెన్సింగ్, స్విమ్మింగ్, రన్నింగ్, షూటింగ్ పోటీలు నిర్వహిస్తామని తెలి పారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు మధ్యప్రదేశ్ ఉజ్జయినిలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. జట్ల ఎం ట్రీల సమాచారం కోసం 94418 12694ను సంప్ర దించాలని ఉజ్వల్ సూచించారు.

జిల్లా జట్లు ఎంపిక

కృష్ణా జిల్లా బాలబాలికల జట్లను గురువారం ఎం పిక చేశామని సంఘ జిల్లా కార్యదర్శి మరీదు నరేంద్రబాబు తెలిపారు. ఈడుపుగల్లు స్విమ్మింగ్ పూల్‌లో పలు పోటీలు నిర్వహించామని చెప్పారు. టెట్రాథ్లాన్ పోటీల్లో ఫెన్సింగ్, స్విమ్మిం గ్, రన్నింగ్, షూటింగ్ పోటీలు నిర్వహించామని తెలిపారు.

జోరుగా కోడి పందేలు

- టీడీపీ నాయకుల కనుసన్నల్లో పందేలు
- లక్షకు రూ. 10వేలు కమీషన్ తీసుకుంటున్న నిర్వాహకులు

విజయవాడరూరల్: నున్న గ్రామం పరిసర ప్రాం తాల్లో టీడీపీ నాయకుల కనుసన్నల్లో గత నాలుగు రోజులుగా కోడి పందేలు జోరుగా సాగుతు న్నాయి. పోలీసు పర్మిషన్ ఉందని చెప్పడంతో విజ యవాడ పరిసర ప్రాంతాల్లోని పందెం రాయుళ్లు కోడిపుంజులతో పెద్ద సంఖ్యలో వస్తున్నారు. గురు వారం వికాస్ కాలేజీ రోడ్డులో ఇండ్లాస్ ఆసుపత్రి వెనుక భాగం దగ్గరలో కోడి పందాలు ముమ్మరం గా జరిగాయి. ఈ విషయం తెలుసుకున్న నున్న పోలీసు స్టేషన్ సీఐ పి.కృష్ణమోహన్, ఎస్ఐ విమల సిబ్బందితో కోడిపందాల బరి దగ్గరికి వెళ్లడంతో పందెం రాయుళ్లు పలాయనం చిత్తగించారు. ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసు కొని వివరాలు సేకరిస్తున్నారు. పోలీసులు ఒక బైక్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. అయితే పోలీసుల అదుపులో ఉన్న వారిని వదిలేయాలని అధికార పార్టీ నాయకుల నుంచి ఫోన్లు వెళుతు న్నట్లు సమాచారం.

రోజుకొక ప్రాంతంలో..

లక్ష రూపాయల పందెంకు రూ.10 వేలు చొప్పున టీడీపీ నేతలు కమీషన్ తీసుకుంటున్నారు. రూ. 50వేలకు రూ. 5వేలు, రూ. 25వేలకు రూ.3 వేలు చొప్పున కమీషన్ తీసుకొని అధికారులను మేనేజ్ చేయాలని చెబుతున్నారు. ఈ తతంగం గత నాలుగు రోజులుగా జరుగుతోంది. రోజుకొక ప్రాం తం మార్చి కోడిపందేలను నిర్వహిస్తున్నారు. పాతపాడు వెళ్లే రోడ్డులో ప్లాట్లు ఉన్న ప్రాంతంలో కూడా పందేలను నిర్వహిస్తున్నారు.

విజయదుర్గ ఆలయంలో చండీహోమం



చండీహోమంలో పాల్గొన్న ఉభయదాతలు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): విజయవాడలోని భీమన వారి పేటలో వేంచేసిన శ్రీవిజయదుర్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం చండీహోమం నిర్వహించారు. ఆషాఢ అమావా స్యను పురస్కరించుకుని స్వామికి పంచామృత అభిషేకాలు, విశేష అర్చనలు జరిగాయి. ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, పవన్‌కుమార్ శర్మ స్వామికి వివిధ రకాల పండ్లు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆ తర్వాత యాగశాలలో జరిగిన చండీహోమంలో పలువురు ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం పూర్ణాహుతిని శాస్త్రోక్తంగా జరిపిం చారు. స్వామి వారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శిం చుకుని తమ నామగోత్రాలతో పూజలు జరిపించు కున్నారు.

మహిళా విద్యతోనే సామాజిక వికాసం : డీసీపీ



గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీసీపీ సరిత

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): మహిళా విద్యతోనే సామాజిక వికాసం సాధ్యమని డీసీపీ కె.జి.వి.సరిత పేర్కొన్నారు. విజయవాడ నగరంలోని గాంధీజీ మహిళా కళాశాల 35వ వ్యవస్థాపక దినోత్సవం కళాశాల ప్రాంగణంలో గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సరిత గాంధీజీ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం ఆమె మాట్లాడుతూ.. మహిళా విద్య కోసం పాతబస్తీలో కళాశాలను స్థాపించి 35 సంవత్సరా లుగా కొనసాగించడం అభినందనీయమన్నారు. విద్యార్థినులు తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళా శాల కరస్పాండెంట్ సి.ఎల్.కాంతారావు మాట్లా డుతూ.. కళాశాల ప్రస్థానాన్ని వివరించారు. ఈ సం దర్భంగా విద్యార్థినులు సహకారంతో వెయ్యి మం ది పేదలకు అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమం లో కమిటీ ఉపాధ్యక్షుడు కె.వి.పిచ్చయ్య, ప్రిన్సి పాల్ ఎం.రమణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అదనపు నైపుణ్యాలు పెంచుకోవాలి



శిక్షణ పొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ అనురాధ, ముఖ్యఅతిథి బోధిసత్య

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థులు ఉద్యోగాలు పొందాలంటే సిలబస్‌తో పాటు, అద నపు కోర్సుల్లో శిక్షణ అవసరమని సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ బోధిసత్య కుందు సూచించారు. నలంద డిగ్రీ కళాశాలలో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అకాడమీ, అతోస్ ప్రయాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అదనపు కోర్సుల్లో శిక్షణ ఇచ్చారు. ఆ శిక్షణ ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజే శారు. ఈ సందర్భంగా బోధిసత్య కుందు మాట్లా డుతూ.. విద్యార్థులు ఉద్యోగాలకు కావాల్సిన మెల కువలు, సమస్యల పరిష్కారం వంటి విషయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువుతో పాటు అదనపు నైపుణ్యాలు అవసరమని సూచిం చారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ చంద్రగి రి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపుల భర్తపై ఫిర్యాదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): అనుమానంతో భార్యను వేధిస్తున్న భర్తపై కొత్తపేట పోలీసులు గురు వారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేర కు.. గొల్లపాలెంగట్టు కస్తూరిబా ఆశ్రమం ప్రాంతం లో బొమ్మిడి అంజలికి 12 ఏళ్ల కిందట వడ్డీకాసులుతో వివాహమైంది. వడ్డీకాసులు ఓ ప్రయివేటు కంపె నీలో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. కొంత కాలంగా వడ్డీకాసులు భార్య అంజలిని అను మానంతో వేధింపులకు గురి చేయసాగాడు. దీనిపై పెద్ద మనుషులలో పెట్టి మాట్లాడుకున్నా ఫలితం లేకుండా పోయింది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ఆటో డ్రైవర్‌పై దాడి

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): పాత గొడవల నేపథ్యంలో ఆటోడ్రైవర్‌పై దాడికి పాల్పడిన ముగ్గు రిపై కొత్తపేట పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. నైజాంగేటు ప్రాంతానికి చెందిన పలివెల విజయ్ ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 23వ తేదీ రాత్రి డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్తున్న అతనిపై ఇసు కపల్లి నాని, ఇసుకపల్లి రాజీవ్, బాబు వెనుక నుంచి వచ్చి దాడి చేసి గాయపరిచారు. గతంలో ఆ ముగ్గు రితో తనకు విభేదాలు ఉన్నట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.